She teams visit



## మహిళలు, బాలికల భద్రతే లక్ష్యం : శక్తి బృందం



ప్రదర్శనలో పాల్గొన్న శక్తి బృంద సభ్యులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: మహిళలు, బాలికలకు చేయూతనందించి వారు మోసపోకుండా కాపాడటం శక్తి బృంద లక్ష్యమని బృందం సభ్యులు చెప్పారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఉదయం ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ మహిళలు, బాలికలకు ఎలాంటి సమస్యలు ఉన్నా చెపితే పరిష్కరిస్తామని చెప్పారు. విద్యార్థినులకు ర్యాగింగ్, వేధింపులు వంటి సమస్యలు ఎదురైతే 112 లేదా 100 నెంబరుకు ఫోను చేస్తే శక్తి బృందం రక్షణ కల్పిస్తుందన్నారు. ఉన్నతాధికారులు సీడీలతో రూపొందించిన అంశాలను తెరపై ప్రదర్శించి అవగాహన కల్పించారు. అనంతరం ప్రదర్శన నిర్వహించారు. బృంద సభ్యులు కె.లక్ష్మీతిరుపతమ్మ, ఎ.అనిత, ఎస్.నాంచారమ్మ వివిధ మహిళా రక్షణ చట్టాల గురించి వివరించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ బోగాధి సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షతవహించారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

Shakthi teams visit